మండల అభివృద్ధికి జడ్పీటీసీ కృషి

ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, జూలై 4: మండల అభివృద్ధికి జడ్పీటీసీ ఎంతో కృషి చేశారని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ పదవీ కాలం ముగిసిన సందర్భంగా గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని మాట్లాడారు. ఐదేండ్ల పదవీకాలంలో జడ్పీటీసీ శ్రీలత అభివృద్ధికి పర్యాయపదంగా మారారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చెప్పారు. జడ్పీటీసీగా శ్రీలత కొత్తూరు మండలాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు.

రూ. 31లక్షల ప్రొసీడింగ్ అందజేత

రూ. 31 లక్షల ప్రొసీడింగ్‌ను గూడూరు, ఎస్‌బీపల్లి, పెంజర్ల, ఇన్ముల్‌నర్వ, కొత్తూరుకు చెందిన నాయకులకు ఎమ్మెల్సీ, జడ్పీటీసీ శ్రీలత అందించారు. సమ్మేళనంలో జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాడ్గుల, జూలై: మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం జరిగిన మాడ్గుల జడ్పిటీసీ ప్రభాకర్‌రెడ్డి వీడ్కోలు సభకు హాజరైన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జడ్పిటీసీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ప్రత్యేక ఆఫీసర్లు

మండల ప్రత్యేక అధికారుల నియామకం
బాధ్యతలు స్వీకరణ
ముగిసిన మండల పాలకవర్గం పదవీకాలం

షాబాద్, జూలై 4 : ఎంపీపీల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ఆయా మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. రంగారెడ్డిజిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కొప్పుల విజయ్‌కుమార్‌రెడ్డిని షాబాద్ మండల ప్రత్యేకాధికారిగా నియమించింది. గురువారం ఆయన షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అపర్ణ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ప్రత్యేకాధికారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీవో హన్మంత్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

షాబాద్‌లో ఎంపీడీవో అపర్ణ సమక్షంలో మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కొప్పుల విజయ్‌కుమార్‌రెడ్డి

ఆమనగల్లు మండల స్పెషల్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న సుజాతను సన్మానిస్తున్న ఎంపీడీవో కుసుమ మాధురి, సిబ్బంది

మంచాల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపడుతున్న సుభాషిని

ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో వెంకటమ్మ తదితరులు

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయనను ఎంపీడీవో వెంకటమ్మ, ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఎంపీవో లక్పతి, పీఆర్టీయూ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు వరకాల పరమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన సుభాషిని

మంచాల : మండల ప్రత్యేకాధికారిగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ డీఆర్‌డీవోగా విధులు నిర్వహిస్తున్న ఎన్ సుభాషిని గురువారం ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, ఈపీఆర్డీ మధుసూదనాచారి, జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా సుకీర్తి

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి చేవెళ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్త్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండల ప్రత్యేక అధికారిగా రమాదేవి (ఏడీఏ) గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్‌కు ఎంపీడీవో వెంకయ్యగౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో గీతారెడ్డి, ఎస్పీటీ, ఏపీఎం, ఏపీవో పాల్గొన్నారు.

యాచారం : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజారమణి గురువారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సమక్షంలో బాధ్యతలను చేపట్టారు.

ఆమనగల్లు : మండల స్పెషల్ అధికారిగా మహేశ్వరం ఏడీఏగా విధులు నిర్వహిస్తున్న సుజాత నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కుసుమ మాధురి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సన్మానించారు.

కొత్తూరు : రాజేంద్రనగర్ ఏడీగా విధులు నిర్వహిస్తున్న కె. లీనా గురువారం కొత్తూరు మండల ప్రజాపరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మండల ఎంపీడీవో అరుంధతి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొయినాబాద్ : మొయినాబాద్ ప్రత్యేక అధికారిగా హర్టికల్చర్ జిల్లా ఏడీఏ సంజజ్‌కుమార్‌ను నియమించగా, గురువారం బాధ్యతలు స్వీకరించారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా రంగారెడ్డి జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ డీడీ గోవిందరావును నియమించింది. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి ఉన్నారు.

కడ్తాల్ : మండల ప్రజాపరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. కడ్తాల్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరిదేవి నియామకమయ్యారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో సుజాత, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. సమావేశంలో ఎంపీవో తేజ్‌సింగ్, సూపరింటెండెంట్ వెంకటమహాలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రతిమాదేవి, సిబ్బంది మల్లేశ్, సయ్యద్ సమీర్ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుకీర్తి

శంకర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి రమాదేవికి స్వాగతం పలుకుతున్న ఎంపీడీవో వెంకయ్య, సిబ్బంది

కొత్తూరు : మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లీనా

యాచారం: మండల ప్రత్యేకాధికారిణిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పద్మజారమణి

కడ్తాల్ మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామేశ్వరిదేవి



ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, జూలై 4 : అంకితభావంతో పని చేసే ప్రజాప్రతినిధులకు రాజకీయాల్లో వీడ్కోలు ఉండదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల ప్రజాపరిషత్ పాలకవర్గం వీడ్కోలు సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఎంపీపీ దంపతులు నక్షత్రంజయవంత్, ఎంపీటీసీలు, అధికారులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎంపీపీ దంపతులు గునుగుర్తి నక్షత్రంజయవంత్‌ను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎంపీటీసీలను సన్మానించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ గునుగుర్తి నక్షత్రంజయవంత్, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మండల ప్రత్యేక అధికారి, హర్టికల్చర్ ఏడీఏ సంజయ్‌కుమార్, ఎంపీడీవో సంధ్య, వ్యవసాయ అధికారి రాగమ్మ, సూపరింటెండెంట్ సులోచన, ఏపీఎం రవీందర్, వైస్ ఎంపీపీ మమత, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీలు అర్చనయాదయ్య, ప్రభావతిగణేశ్‌రెడ్డి, మల్లేశ్, సుజాతరాజు, రాంరెడ్డి, పద్మమ్మ, రవీందర్‌రెడ్డి, రితీశ్‌రెడ్డి, అర్జున్, అంజయ్య, సుమలతాజైపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ బిలాల్, నాయకులు జయవంత్, గణేశ్‌రెడ్డి, కేబుల్ రాజు, రాజు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

మంచాల : మంచాల మండల జడ్పీటీసీగా మర్రి నిత్య పదవీకాలం ముగుస్తుండడంతో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీవో శాంతిశ్రీతో పాటు అంగన్‌వాడీ టీచర్లతో కలిసి మంచాల రైతు వేదికలో జడ్పీటీసీని ఘనంగా సన్మానించారు. వీరితో పాటు మండల ప్రత్యేకాధికారి సుభాషిని, ఎంపీడీవో బాలశంకర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కడ్తాల్ : పదవీ కాలం ముగియడంతో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, నాయకులు పాండూనాయక్, శ్రీనూనాయక్, గణేశ్, భీమన్, జగన్, సక్రు, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

కడ్తాల్ (తలకొండపల్లి): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నిర్మలశ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను నాయకులు, అధికారులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగారెడ్డి, మండల ప్రత్యేకాధికారి ముత్యాలు, ఎంపీడీవో శ్రీకాంత్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, అంబాజీ, రమేశ్, హేమరాజు, సోనియా, లక్యా, సోని, రఘునాయక్, పెంటమ్మ, మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య, నాయకులు బాలకుమార్‌గౌడ్, రేణురెడ్డి, ఆజీజ్, డేవిడ్, రాజేందర్‌రెడ్డి, రఘు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యలు స్వీకరించిన అమరేందర్‌రెడ్డిని గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, తుర్కయాంజాల్ మాజీ సర్పంచ్ దశరథ, రైతుసేవా సహకార సంఘం తుర్కయాంజాల్ మాజీ డైరెక్టర్ అశోక్, నాయకులు నరేందర్, చందులు రాగన్నగూడ వార్డు కార్యాలయంలో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, జూలై 4: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం కురుమ సంఘం మండల ఉపాధ్యక్షుడు దండు సత్యం ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే, వివిధ పార్టీల నేతలు వేర్వేరుగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఉప సర్పంచ్‌లు గంగి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్, కురుమ సంఘం సభ్యులు మల్లేశ్, సాయినాథ్, మల్లేశ్, రాఘవేంద్ర, ప్రవీణ్‌కుమార్, మల్లేశ్, ఇబ్రహీంపల్లి మల్లేశ్, వెంకటేశ్, పాండూయాదవ్, వైభవ్‌రెడ్డి, హరీశ్ ఉన్నారు.

రావినారాయణరెడ్డి కాలనీలో..

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర హరిసింగ్‌నాయక్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధిలోని కుర్మ సంఘం భవనం వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతిని కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మ సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షుడు వస్పరి బాబాయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహ, డైరెక్టర్లు రాజు, కొమరయ్య, సంఘం యువజన విభాగం అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు నాగేశ్, మాజీ అధ్యక్షుడు లింగమయ్య, నాయకులు వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

షాబాద్ : తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుర్మ సంఘం షాబాద్ మండల అధ్యక్షుడు మద్దూరి పాండు, జిల్లా ఉపాధ్యక్షుడు రాపోల్ నర్సింహులు అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం మండల మాజీ అధ్యక్షుడు మద్దూరి మల్లేశ్, ఉపాధ్యక్షుడు క్యామ నారాయణ, కృష్ణ, యూత్ అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షుడు యాదయ్య, వెంకటయ్య, కార్యదర్శి సిద్దాపురం శివకుమార్, గవ్వల రాజు, సలహాదారుడు నరేందర్, నాయకులు చెన్నయ్య, రాజు, హన్మంతు, శ్రీనివాస్, సాయన్న, వెంకటేశ్ పాల్గొన్నారు.

కడ్తాల్ పట్టణంలో...

కడ్తాల్ : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఛండీశ్వర కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కురుమ సంఘం నాయకులు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సంఘం సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, అన్మాస్‌పల్లి మాజీ సర్పంచ్ శంకర్, సంఘం సభ్యులు రాజేశ్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదయ్య, పెంటయ్య, రమేశ్, మహేశ్, శేఖర్, లక్ష్మీనారాయణ, మల్లేశ్, శ్రీకాంత్, నాగరాజు, చంద్రయ్య, కృష్ణ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : మండల పరిధిలోని అంతారం, ఆలూర్ గ్రామంల్లో దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికిశోర్, పరిగి నర్సింహులు, మాజీ సర్పంచ్ విజయలక్ష్మీనర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

హామీలను అమలు చేస్తాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జూలై4: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అమలుచేసి తీరుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుభరోసా పథకం అమలు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇస్తుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించండి

ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ఆ బాధ్యత పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లపై ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వసతి గృహాల వార్డెన్లు, పాఠశాలల హెచ్‌ఎంలు, గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని, నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రోడ్డుకు మరమ్మతులు

నక్కలపల్లి రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న నాయకులు

మొయినాబాద్, జూలై 4: మండల పరిధిలోని తోలుకట్టా నుంచి వయా ఎతుబార్‌పల్లి మీదుగా నక్కలపల్లి వరకు రోడ్డును మరమ్మతులు చేయడానికి మాజీ ఎంపీటీసీ గౌరి మానస సతీశ్‌కుమార్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి మరమ్మతులు చేయించారు. వీరితో పాటు కేజీ టూ పీజీ జేఏసీ స్టేట్ కన్వీనర్, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరి సతీశ్ కుమార్, రాష్ట్ర నాయకులు షాబాద్ దర్శన్, శ్రీరాంనగర్ మాజీ సర్పంచ్ మాణెయ్య, తోలుకట్టా మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ, నాయకులు నిరంజన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భిక్షపతిముదిరాజ్, గౌరి రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ భిక్షపతి, గౌరి కృష్ణ, కొండ నర్సింహులుగౌడ్, దేవదాసు, శ్రీశైలం, జంగయ్య, మహ్మద్ జహంగీర్, బుచ్చయ్య, ఎల్లయ్య, గౌరి శ్రీకాంత్, రవి, రాజేష్‌గౌడ్, ఎండీ హరీఫ్, రాఘవేందర్, మహ్మద్ అహ్మద్, సురేశ్, మల్లేశ్, ప్రభాకర్, లక్ష్మణ్, అర్జున్, రాజేశ్, మల్లేశ్, పెంటయ్య, గోపాల్, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి

కడ్తాల్, జూలై 4: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివెల్యూషన్ సంస్థ ప్రతినిధి విశ్వేశ్వర్‌రావు, పాఠశాల హెచ్‌ఎం పర్వతాలు అన్నారు. స్కూల్ ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్‌లో భాగంగా సీజీఆర్ ఆధ్వర్యంలో, గురువారం మాడ్గుల్ మండల పరిధి ఇర్విన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 22 రకాల ఔషధ మొక్కలను నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ వర్ధన్, నగేశ్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల కోసం దరఖాస్తు చేసుకోండి

చేవెళ్ల రూరల్ : ఈత, టేకు, పండ్ల మొక్కలు అవసరమున్న రైతులు పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, 5ఎకరాల లోపు సన్న, చిన్నకారు రైతులు కార్యదర్శులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మొక్కలు నాటుట, వాటి సంరక్షణకు గాను ప్రతి మొక్కకు రూ.5 చొప్పున రూ.3000 మించకుండా మెయింటెనెన్స్ చార్జీల కింద ఇవ్వనున్నట్లు తెలిపారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి

తుర్కయాంజాల్, జూలై 4 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి సర్వే నంబర్ 338, 212లో అక్రమంగా వెలసిన వెంచర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తుర్కయాంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్‌ఎమ్‌డీఏ లేఅవుట్ చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్ చేస్తున్నారని అన్నారు. 10శాతం పార్క్ స్థలం వదలకుండానే ప్లాట్లను ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అనుమానాస్పదస్థితిలో వృద్ధుడు మృతి

చేవెళ్ల రూరల్, జూలై 4 : వృద్ధుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హబీబుల్లాఖాన్ కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మినీ స్టేడియం వద్ద ఉన్న ఒక గదిలో భీమయ్య (65) ఉండేవాడు. ప్రతిరోజూ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద చాయ్ తాగేవాడని, గురువారం టీ తాగడానికి భీమయ్య రాలేదని, అక్కడే ఉండే సెక్యూరిటీ గార్డ్ సుగార్ సింగ్ తెలిపాడు. దీంతో సెక్యూరిటీ గార్డ్ గది దగ్గరకు వెళ్లగా గది తలుపులు తెరిచి ఉన్నాయని, భీమయ్య గొంతుకు తీవ్ర గాయమైందని, అతడి కుడి చేతిలో కత్తి ఉందని, మంచంపై రక్తస్రావంతో పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హబీబుల్లాఖాన్ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

షాద్‌నగర్‌టౌన్, జూలై 4: సైబర్ నేరాలతో పాటు అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాద్‌నగర్ పోలీస్ సిబ్బంది భూపాల్‌రెడ్డి, సుష్మ, శ్రీనివాస్, దస్తయ్య, జమీర్ సూచించారు. షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం ప్రయాణికులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్‌రూల్స్, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సయమంలో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పడంతో ఆన్‌లైన్ ద్వారా ఎంతో మంది మోసపోతున్నారని, ఎవరైనా మీకు ఫోన్ చేసి ఫోన్ నంబర్‌పై డబ్బులు గెలుపొందడం జరిగిందని, మీకు వచ్చిన ఓటీపీ చెప్పండి అంటే ఎవరూ చెప్పవద్దని సూచించారు. మీరు చెప్పే ఓటీపీతో మీకు సంబంధించిన బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు వారికి వెళ్తాయనే విషయాన్ని గ్రహించాలన్నారు. అదే విధంగా చైన్ స్నాచింగ్ దొంగల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత ఆన్‌లైన్ గేమ్‌లు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. దొంగతనాలు జరిగినా, అపరిచిత వ్యక్తులు సంచరించినా 100కు సమాచారం అందించాలన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఇబ్రహీంపట్నం, జూలై 4: ఇబ్రహీంపట్నం చెరువులో గురువారం గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయసుగల వ్యక్తి చెరువులో పడిపోయి తేలియాడుతుండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని వెలికితీసి ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. మృతదేహంపై తెలుపు రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంట్ కలిగి ఉన్నాయని, ఎవరైనా అదృశ్యమైనవారు ఇబ్రహీంపట్నం పోలీసులను సంప్రదించాలని ఎస్సై మారయ్య తెలిపారు.

పోషణ్ అభియాన్‌పై అవగాహన

పెద్దఅంబర్‌పేట, జూలై 4: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యారెడ్డి అన్నారు. గురువారం పెద్దఅంబర్‌పేట శాంతినగర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రయోజనాలపై తల్లులు, చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ నియామకం

అధ్యక్షుడిగా ధనంజయ్యగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 4 : తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీ సమావేశాన్ని మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన అధ్యక్షుడిగా అంతటి ధనంజయ్యగౌడ్, ప్రధానకార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా ఏనుగు జంగయ్య, నంగునూరు నాగరాజు, సహాయ కార్యదర్శిగా అత్తాపురం లావణ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు వెంకటేశంగౌడ్, సుధాకర్, జంగయ్య, కృష్ణకుమార్, జంగయ్య, కృష్ణకుమార్, జంగంగౌడ్ పాల్గొన్నారు.